## పశువులా ప్రవర్తించబోయిన ఆ మానవ మృగానికి ఆ అమ్మాయి బుద్ధిచెప్పిన వైనం?

# అంకుల్

పెన్మత్స శ్రీకాంత్‌రాజు కథ

నిద్రపోతున్న శ్రుతి ఉలిక్కిపడి లేచింది!

తనకి కడుపులో కుడిప్రక్కనుండి సన్నగా నొప్పి వస్తోంది. పొట్టని ఓ చేత్తో నొక్కిపట్టి... రెండో చేత్తో మంచం ప్రక్కనే వున్న స్విచ్ నొక్కింది. టపటపా కొట్టుకుని వెలిగింది ట్యూబ్‌లైట్.

అప్పుడు చూసుకుంది. భయంతో నుదుట చెమటపట్టింది.

''అమ్మా!...'' కాస్త గట్టిగానే పిలిచింది శృతి. ఆదుర్దా నిండిన గొంతుతో... రెండు నిమిషాల తర్వాత...

''శృతీ పిలిచావా?!'' అంటూ వచ్చింది నీరజ.

అర సెకనులో పరిస్థితి అర్థమయింది ఆమెకి!

''కంగారు పడకు... నీకేమీ భయంలేదు...'' కూతురి భుజం చుట్టూ చెయ్యేసి ధైర్యం చెపుతూ అంది నీరజ.

తల్లి ''భయంలేదు...'' అని ధైర్యం చెప్పగానే శృతి ఆందోళన కాస్త తగ్గింది. ఆ వయసులో ముఖ్యంగా ఆ టైంలో ఆడపిల్ల తల్లి దగ్గరుంటే చాలా నిశ్చింతగా ఫీలవుతుంది.

★ ★ ★

తర్వాత రోజు సాయంత్రం శృతి ఫ్రెండ్ సుష్మ వచ్చింది.

''ఈవేళ స్కూలుకి రాలేదేం?!'' గదిలో ఓ మూల చాపమీద కూర్చున్న శృతిని అడిగింది సుష్మ.

''నేను పెద్దమనిషిని అయ్యాను...'' గొంతు బాగా తగ్గించి చెప్పింది శృతి.

''నిజమా?! అయితే ఇలా చాపమీద కూర్చోవడం ఎందుకు?! రెండు నెలల క్రితం నేనూ పెద్ద మనిషిని అయ్యాను. మా మమ్మీ తలస్నానం చేయించింది! అంతే! ఆ తర్వాత మామూలుగా ఇంట్లో తిరిగేశాను'' చెప్పింది సుష్మ.




''ఏమో మరి. మా అమ్మ అందర్నీ పిలిచి చాపవేయించి... ఇక్కడ కూర్చోబెట్టింది. ఇంకా మా చుట్టాలందరూ వస్తారట. వారం రోజులు స్కూల్‌కి సెలవు పెట్టేయమంది మా అమ్మ! ఈ లీవ్ లెటర్, రేపు స్కూల్లో మాస్టారుకి ఇచ్చేయి...''

చాపక్రిందనుండి తను ముందుగా వ్రాసి వుంచిన లీవ్ లెటర్ తీసి సుష్మకి ఇచ్చింది శృతి.

''అలాగే రేపు మళ్లీ వస్తాను. స్కూల్‌లో చెప్పిన

నోట్స్ నీకు ఇస్తాను. ఎక్కించుకుందువుగాని'' వెళ్లిపోయింది సుమ.

శృతికి చాపమీద కూర్చోవడానికి చాలా అనీజీగా వుంది. జరుగుతున్న తతంగాలన్నీ ఆమెకు చిరాకు తెప్పిస్తున్నాయి.

రాత్రికి రాత్రి తన బాల్యాన్ని ఎవరో దోచుకుపోయినట్టుంది ఆమెకి. శల్యపరీక్ష చేస్తున్నట్టు చూస్తున్న పేరంటాళ్ల చూపుల్ని ఆమె తట్టుకోలేకపోతోంది.

''అప్పుడే తను పెద్ద మనిషి అయిపోయిందా?'' ఆశ్చర్యంగా అనుకుంది శృతి.

తనకి ఇష్టం లేకపోయినా తల్లి చెప్పినట్టు నడుచుకుంది శృతి ఆ వారం రోజులూ...

ఫంక్షన్ అయిపోయింది! వచ్చిన చుట్టాలందరూ వెళ్లిపోయారు. హడావిడి తగ్గింది.

''రేపట్నుంచి బడికి వెళ్లొచ్చు...'' సంతోషంగా అనుకుంది శృతి.

కాని ఆమె సంతోషం ఎంతో సేపు నిలవలేదు.

ఆవేళ ఫస్ట్ పీరియడ్ లెక్కల మాస్టారుది! ఆయన హాజర్ తీసుకుంటూ శృతి నెంబర్ అడిగేడు... ''ఏం శృతి వారం రోజులు స్కూల్ ఎగ్గొట్టేశావ్?! లీవ్ లెటర్‌లో జ్వరం అని వ్రాసేవు. కాని నిన్ను చూస్తే జ్వరం వచ్చి తగ్గినదానిలా లేవు!''

బిక్కముఖమేసింది శృతి ఏం చెప్పాలో తెలియక.

ఆయన 'అర్థమైంది' అన్నట్టు సన్నగా నవ్వాడు. సిగ్గుతో ఖుంచించుకుపోయింది శృతి.

శృతి తెల్లగా బొద్దుగా వుంటుంది. వారం రోజులు ఇంట్లో కూర్చుని చిమ్మిడి, చలిమిడి తినడంవల్ల మరింత నిగారింపు వచ్చింది ఆమె మేనిలో!

క్లాసులోని అబ్బాయిలందరి చూపుల్లోను మార్పు వచ్చినట్టు గమనించింది శృతి. అందరి చూపుల్లోనూ ఒకటే భావం... ''నువ్వింక పాపవు కావు... అమ్మాయివి'' అనే భావం.

★ ★ ★

తర్వాత రోజు ఉదయం...

''సుష్మ స్కూల్‌కి వెళ్లిపోయిందాండి?'' అడిగింది శృతి.

పుస్తకాల సంచి భుజానికి తగిలించుకుని... ఇస్త్రీ చేసిన యూనిఫాం వేసుకుని నీట్‌గా తయారై వచ్చిన శృతివంక అదోలా చూస్తూ... ''లేదు. భోంచేస్తోంది. రా ఇలా కూర్చో...'' తన ప్రక్కన చోటు చూపిస్తూ అన్నాడు శంకర్రావు.

శంకర్రావు సుష్మ తండ్రి.

శృతి మొహమాటంగా నిలబడే వుంది.

శంకర్రావు లేచొచ్చి చొరవగా శృతి చెయ్యి పట్టుకుని తన పక్కన కూర్చోబెట్టుకున్నాడు.

''బాగా చదువుతున్నావా?'' శృతి చేతి నునుపుని పరిశీలిస్తూ అడిగాడు శంకర్రావు.

''బానే చదువుతున్నానండి'' తన చేతిని విడిపించుకోవడానికి ట్రయ్ చేస్తూ అంది శృతి.

''బాగా చదవాలి మరి'' శృతి చేతిని వదిలేసి తన చేతిని ఆమె తొడమీద నిమురుతూ ఆనందాన్ని ఆస్వాదించసాగాడు.

శంకర్రావు చూపు శృతి ముఖంమ్మీంచి దిగి సరిగ్గా ఆమె గుండెలపై ఆగిపోయింది. అంతే! అయస్కాంతానికి అంటుకున్న ఇనుపముక్కలా అతని చూపులు ఆమె గుండెలమీంచి కదలడంలేదు!

శంకర్రావు కళ్లల్లో ఆశ! పకోడీల పొట్లం కనపడగానే కుక్క కళ్లల్లో కదలాడే భావం... శంకర్రావుకళ్లల్లో కనిపిస్తోంది.

శృతికి అతని రెండుకళ్లూ పొడిచెయ్యాలనిపించింది.

ఇంతలో సుష్మ రెడీ అయి వచ్చేసింది.

''హమ్మయ్య'' అనుకుంటూ ఒక్క

ఉదుటున శంకర్రావు ప్రక్కనుండి లేచొచ్చేసింది. శంకర్రావు ముఖంలో నిరాశ స్పష్టంగా కనిపించింది.

★ ★ ★

ఆడది పదమూడేళ్లకి పెద్ద మనిషైపోతుంది. అంతే ఆ ఆడదాన్ని చూడగానే మగాళ్లకి గుండె జిల్‌మంటుంది! వళ్లంతా తిమ్మెరెక్కిపోతుంది.

అప్పటివరకు ఆ పిల్లతో సన్నిహితంగా తిరిగినా రాని ఆలోచన అప్పుడు దానంతట అదే వచ్చేస్తుంది!

★ ★ ★

తర్వాత రోజు మధ్యాహ్నం...

''సుష్మ...'' పిలిచింది శృతి.

''తలుపులు గెడ పెట్టలేదు. లోపలికి రా...'' అన్నాడు శంకర్రావు.

''వీడు ఇంట్లోనే చచ్చాడా?!'' విసుగ్గా అనుకుని తలుపులు తెరుచుకుని లోపలికెళ్లింది శృతి.

''సుష్మ లేదా అంకుల్?'' అడిగింది శృతి.

''లేదు. తనూ, వాళ్లమ్మ వూరు వెళ్లారు. రేపు వచ్చేస్తారు'' అన్నాడు శంకర్రావు. అతని వంటిమీద లుంగీ మాత్రమే వుంది! అతను ఆరు అడుగుల పొడవు. పొడవుకు తగ్గ లావు. పై పెదవిపై దట్టంగా పెరిగిన మీసాలు... ఎల్లప్పుడూ పెదవులపై కదలాడే వంకర నవ్వు! సినిమాలో విలన్‌లా వుంటాడు.

''అయితే నేను వెళ్లిపోతాను అంకుల్...'' మెనుదిరిగింది శృతి.

''వెళుదువుగానిలే... ఈ కామిక్ బుక్ చదివేవా?'' కామిక్స్ పుస్తకం తెచ్చి శృతికి ఇచ్చి బలవంతంగా కూర్చోబెట్టాడు శంకర్రావు.

''ఇంటికి పట్టుకెళ్లి చదివేసి ఇస్తానంకుల్...''

''అలాగే పట్టుకెళుదువుగాని...' అన్నట్టు నీకో విష్యం తెల్సా?'' నాకు పుట్టుమచ్చల శాస్త్రం తెల్సు! ఏ పుట్టుమచ్చ ఎక్కడ వుంటే ఏం జరుగుతుందో నాకు తెల్సు! నీకు కాళ్లమీద ఏవైనా పుట్టుమచ్చలున్నాయా?'' శృతి పావడా పైకి జరుపుతూ అడిగాడు శంకర్రావు.

బిత్తరపోయింది శృతి!

శంకర్రావు శృతి పావడాని పైపైకి జరుపుతుంటే ముఖం వెనక్కి వాల్చి... ''అంకుల్'' భయంగా అంది శృతి.

ఆమె నుదురంతా చెమటలు పట్టేసింది. భయంతో ఆమె చిన్న నోరు మరింత చిన్నదైంది.

ముద్దుపెట్టుకున్న తర్వాత శంకర్రావు దృష్టి

## నాక్కాదు

''రెండు సిగరెట్లు ఇవ్వండి'' అన్నాడు ఆరేళ్ల నాని కిళ్లీ షాపుకొచ్చి.

''ఏం బాబు ఇంత చిన్న వయసులో సిగరెట్లు త్రాగడం తప్పుకదూ''

''నాకు కాదండి మా తమ్ముడికి''

''ఆ...?''

- రీసు అనూరాధ (తెనాలి)



ఇంకా పరిపూర్ణం దాల్చని ఆమె గుండెలపై పడింది!

''ఇక్కడేంటి నీకు ఎత్తుగా వుంది?!'' అమాయకంగా ముఖంపెట్టి అడిగాడు శంకర్రావు.

అప్పుడు స్పృహలోకి వచ్చింది శృతి.

''మీకు పుట్టుమచ్చల శాస్త్రం బాగా వచ్చుకదా... అంకుల్! సుష్మ లంగాని కూడా రోజూ ఇలా పైకెత్తేసి ఆమెకి పుట్టుమచ్చలు ఎక్కడెక్కడున్నాయో... కొత్తగా ఎక్కడొచ్చాయో చూస్తుంటారా అంకుల్?'' అడిగింది శృతి.


జాకెట్ విప్పుతున్న శంకర్రావు చేతులు టక్కున ఆగిపోయాయి.

అప్రయత్నంగా శృతిని వదిలేశాడు శంకర్రావు.

''నాకిక్కడ ఎత్తుగా వుందేమిటి? అని అడిగారుకదా... సుష్మకి ఇక్కడ నాకంటే కాస్త ఎక్కువ ఎత్తుగానే వుంటుంది. కాబట్టి మీరు రేపు సుష్మ ఊరునుండి రాంగానే అక్కడ ఎందుకంత ఎత్తుగా వుందో... సుష్మ అక్కడ ఏం దాచుకుందో చూసి తెలుసుకోండి!... టీవీలో సిన్మా వస్తుంది... నేనిక వెళ్లొస్తానంకుల్'' అంటూ వెళ్లిపోంది శృతి.

దెబ్బకి శంకర్రావు నెత్తికెక్కిన పైత్యం దిగిపోయింది!

★



డిజైన్ : స్నేహమధ (విశాఖపట్నం)